



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక


మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 26 ఎడిటర్ : పాలగోని రాజేష్ శనివారం 22 -03-2025 పేజీలు : 8 వెల : 4-00

ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై

## కేంద్రం కొరడా

2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ

రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

2లో

## సీట్లు తగ్గితే

### మన వాయిస్ కూడా తగ్గుతుంది

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్





# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్
- మంచిగ పాలన చేయాలంటే చంద్రబాబు రావాలట
- ఆంధ్రప్రదేశ్‌లో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడా!?
- నన్ను ఓడించి ఇప్పుడు 'కేసీఆర్ అన్నా' అంటే ఎలా!?
- కత్తి ఒకరికిచ్చి నన్ను యుద్ధం చేయమంటే ఎట్లా!?: కేసీఆర్

గజ్వేల్,సాయి సూర్య

రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ



క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది.

# దక్షిణదిని దెబ్బతీసే కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు



చెన్నై,సాయి సూర్య


డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

మిగతా 2లో

హైద్రాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్

## ప్రమోషన్ సంగతేంటి?

- అలాంటి వారు చేస్తే..మేమంతా నమ్ముతాం కదా
- అయినా బెట్టింగ్ యాప్‌లో పాల్గొనడం తప్పే
- తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా
- అనన్య నాగళ్ల వెల్లడి




హైదరాబాద్,సాయి సూర్య

బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు- ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి

మిగతా 2లో

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

మిగతా 2లో

### నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సిఎం

### రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

హైదరాబాద్,సాయి సూర్య

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి





## దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడండి

### ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ

అమరావతి,సాయి సూర్య

డీలిమిటేషన్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ రాశారు. దక్షణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్యలో తగ్గింపు లేకుండా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు. 2026లో జరిగే డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన ఉంది.. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ ఆందోళన కలిగిస్తోంది.. గత 15 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గింది.. గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపు మేరకు ఈ తగ్గుదల కనిపించింది..ఇప్పుడు జనాభా లెక్కల ప్రకారం డిలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం తగ్గుతుంది.. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడాలి అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు.


సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 మార్చి 2025

## సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది



చెన్నై,మార్చి22 జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళ నాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది.

### ఆన్‌లైన్ మనీ గేమింగ్
## సంస్థలపై కేంద్రం కొరడా



న్యూఢిల్లీ,మార్చి22 ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహి స్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం




ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమైన వికసిత్ భారత్ - 2047, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు రూపమైన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు తద్వారా వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా సాకారానికి అవసరమైన కార్యాచరణ, సవాళ్లను అధిగమించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపై సమావేశంలో చర్చ జరిగింది. ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, 2019-24 మధ్య అవకతవకలు, ప్రతి గ్రామంలో ప్రతి గృహానికి సురక్షిత తాగునీరు అందించే సంకల్పంతో అమలవుతున్న జల్ జీవన్ మిషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ఇచ్చిన నిధుల పనుల్లో మందగమనం, విజయవాడ బైపాస్ పనుల పురోగతి, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణసడక్ యోజన, లఖ్‌పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. అనంతరం లంకా దినకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పులిచింతల, ప్రకాశం బ్యారేజీ దీర్ఘకాలిక వనరుల ద్వారా జిల్లాలోని అన్ని మండలాలకు సురక్షిత తాగునీరు ఇచ్చే లక్ష్యానికి అవసరమైన ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్లు, పైప్ లైన్లతో సవరించిన డీపీఆర్‌తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. గత అయిదేళ్లలోని అస్తవ్యస్త విధానాలతో కాకుండా వనరుల సద్వినియోగమయ్యేలా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచన ఇవ్వడం జరిగిందన్నారు.

# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

(మొదటి పేజి (తరువాయి)



తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజ మెత్తారుు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికా రంలోకి వచ్చిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా
పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క

హైదరాబాద్,మార్చి22 అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటు-న్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

(మొదటి పేజి (తరువాయి)

నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి



అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజి (తరువాయి)

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతోదక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డీ డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు.

ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు.

### సన్నీ యాదవ్ ముందస్తు
## బెయిల్ పిటిషన్

విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు




హైదరాబాద్,మార్చి22తెలుగు మోటోవ్లాగర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా పేరొందిన బయ్యా సన్నీ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచాడు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ఆరోపణలపై నమోదైన కేసులో అతను ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు సంబంధించి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. అయితే తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సన్నీ యాదవ్‌పై మార్చి 5న నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అతను తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను పలుమార్లు ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై స్థానిక పోలీసులు ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదైన తర్వాత సన్నీ యాదవ్ పరారీలో ఉన్నట్లు- తెలుస్తోంది, దీంతో అతని కోసం లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పోలీసులు అతన్ని త్వరలో పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి సన్నీ యాదవ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 మార్చి 2025

## నేడు హాలియలో జరిగే సభను విజయవంతం చేద్దాం...



చందూరు మార్చి 22 (సూర్య టుడే):
బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 23/03/25 రోజున హాలియా పట్టణ కేంద్రంలో జరుగు కాన్షిరాం 91వ జయంతి సభ కార్యక్రమం కరపత్రాన్ని చండూరు పట్టణ కేంద్రాల్లో ఆవిష్కరిస్తూ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా నాయకులు నేరెళ్ల లింగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఇరిగి శంకర్, ప్రధాన కార్యదర్శ దామెర శ్రీశైలం, ఉపాధ్యక్షులు పొట్టిపాక సుమన్, కార్యవర్గ సభ్యులు మహేష్, గాదేపాక రాజ్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళజోలు అందజేత





చందూరు మార్చి 22 (సూర్య టుడే):
శనివారం రోజు చండూరు మున్సిపాలిటీ లో ఫిబ్రవరి 23 తేదీన చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మన ప్రియతమ నాయకులు రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష జరిపి కళ్లజోళ్లు రాసిన వాళ్లకు శనివారం రోజు మున్సిపాలిటీ ఆఫీసు పక్కన గెస్ట్ హౌస్ (రహదారి బంగళ ) దగ్గర చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం,
కారింగు రాముర్తి, గండూరి జనార్ధన్, భూతరాజు దశరథ, కల్లెట్ల మారయ్య , మాసకృష్ణ, ఇరిగి వెంకటేశం, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్, నల్ల సత్యనారాయణ, జులూరు వెంకటేశం, రాజేంద్ర ప్రసాద్, జవిద్ , ఖాలీల్, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి సభ్యులు పాశం సురేందర్ రెడ్డి



చందూరు మార్చి 22 (సూర్య టుడే):మునుగోడు నియోజకవర్గం ఖుదభక్షపల్లి గ్రామానికి చెందిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహ్మద్ జావీద్ సోదరుడు మహమ్మద్ హమీద్ వివాహ నిశ్చితార్థ వేడుకలు హైదరాబాద్ లోని చాందిని ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మర్రిగూడ మండలం జడ్పిటిసి సభ్యులు పాశం సురేందర్ రెడ్డి హాజరయ్యి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రజాక్, పందుల పాండు,పంతంగి మహేష్, వీరమల్ల మణిపాల్, జాఫర్, అమీర్,మాజిద్, సాజిద్, మహమ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యానవన పంట సాగు అభివృద్ధికి కృషి

రైతుల నుండి 212 దరఖాస్తులు స్వీకరణ


-రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి



యాచారం సూర్య న్యూస్ (మార్చి 23):. తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆదేశాల మేరకు, ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖలో రైతు సంక్షేమ పథకాలు అమలవుతున్న సందర్భంలో మండల వ్యవసాయ అధికారి రఘునాథ్ ఆధ్వర్యంలో మండల పరిధిలో మొండి గౌరెల్లి, చౌదర్పల్లి, గడ్డ మల్లయ్య గూడ గ్రామాల్లో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ... రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించాలని సంక్షేమ పథకాలను సద్వినియం చేసుకోవాలని డ్రిప్పు, స్పిన్కర్లు, పిఓసి పైప్స్, పట్టుపురుగుల పెంపకం సోలార్ ,వ్యవసాయ యంత్రాలు బ్యాటరీ పవర్ ,పంపులు కూరగాయలు విత్తనాలు ఉద్యానవన పంటల సాగు పైలెట్ ప్రాజెక్టుకు ఈ గ్రామాలను ఎంపిక చేశారు. గ్రామ సభలలో రైతుల నుండి 20012 దరఖాస్తులు వివిధ పథకాల కింద తీసుకున్నారు. రైతులు ఈ సంక్షేమ పథకాల పైన అనుమానాలు వ్యక్తమైనచో వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. రైతులందరూ సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ డి హెచ్ హరిత, హెచ్ ఓ హిమాబిందు, నవ్విన, టి ఏ ఎఫ్ %ష% కమిషన్ హరి వెంకట్ ప్రసాద్, ఏ డి ఏ ఇబ్రహీంపట్నం టెక్నికల్ అధికారి రాధిక, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా స్వామి వారి కళ్యాణోత్సవం

-శనివారం స్వామివారికి ఇష్టమైన రోజు
-భక్తి శ్రద్ధలతో పూజలు -అభిషేకాలు,
-ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 23):. యాచారం మండల కేంద్రంలో శ్రీ తిరుమలేష్ గుట్టలో అలివేలు మంగమ్మ వెంకటేశ్వర స్వామి కనుల పండుగగా కళ్యాణోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామికి ఇష్టమైన రోజు, స్వామివారికి కళ్యాణం జరగడం , స్వామి వారిని భక్తులు పూజించి, అద్భుతంగా ఫలితాలు ఇస్తాడని భక్తుల నమ్మకం , స్వామివారికి మంగళ స్నానాలు అభిషేకాలు చేశారు. పండితులు వేద మంత్రాలతో స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. స్వామివారిని భక్తులు మ్రొక్కి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వందలాది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం మహోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి కుమారుడు అభిషేక రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల భాస్కర్, బిక్షపతి గౌడ్, నాయకులు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, నాయిని సుదర్శన్ రెడ్డి, వరికుప్పల సుధాకర్, మారోజు శ్రీనివాస్ చారి, జోగు అంజయ్య, నాయకులు కార్యకర్తలు, అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు, పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగడిపేట గ్రామంలో నీటి సమస్యను తీర్చిన - ఎమ్మెల్యే



చండూర్ మార్చి 22 (సూర్య టుడే):
చండూరు మున్సిపాలిటీ ఐదవ వార్డు లో ఎండాకాలం కావడంతో నీటి ఎద్దడి వస్తుందని ముందస్తు జాగ్రత్తతో మన ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి సమాచారం ఇవ్వగానే అంగడిపేట గ్రామ ప్రజలకు ఎండాకాలంలో నీటికీ ఇబ్బంది లేకుండా చేయాలని తన ఎస్.డి.ఎఫ్. నిధులనుండి తక్షణమే మోటార్ పంపుసెట్ మంజూరు చేయడమైంది . శనివారం రోజు పంపు సెట్ ఫిట్ చేసి నీళ్ళు పోయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్దన్, నల్లగంటి మల్లేశం, సంకోజు బ్రహ్మం, కారింగు రామూర్తి, గండూరు జనార్దన్, ఇరిగి వెంకటేశం, అందిర్క రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు సి.ఐ. ఆదిరెడ్డి కి ఘనంగా సన్మానం



చండూర్ మార్చి 22 (సూర్య టుడే):
శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేశం, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గండూరి జనార్ధన్, కారింగు రామ్మూర్తి, సంకోజు బ్రహ్మం, ఇరిగి వెంకటేశం, అందిర్కా రాజశేఖర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## తిప్పర్తి గ్రామంలో నూతనంగా సగర సంఘం కమిటీ ఎన్నిక



చండూరు మార్చి 22 (సూర్య టుడే):శనివారం రోజు నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో నూతనంగా తిప్పర్తి గ్రామ సగర సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తిప్పర్తి గ్రామ అధ్యక్షుడుగా అంబటి రమేష్ సగర, ప్రధాన కార్యదర్శిగా గజివెల్లి ప్రవీణ్ సగర, కోశాధికారిగా గజివెల్లి రవి సగర జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అంబటి రాజశేఖర్ సగర ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర, ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సగర, సగర సంఘం సీనియర్ నాయకులు రూక సత్యనారాయణ సగర, కొలుగూరి రామకృష్ణ సాగర్, ఉంగరాల సైదులు సగర, నేర్లకంటి సుధాకర్ సగర, ఆలేటి జగన్ సగర, బలుగూరి లక్ష్మయ్య సాగర్, అంబటి ఈశ్వర్ సగర, తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి న్యాయవాదుల వినతి




చండూరు మార్చి 22 (సూర్య టుడే):
చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆ ప్రాంత న్యాయవాదులు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు కి వినతి పత్రం అందజేయడం జరిగినది. గత 20 ఏళ్ల క్రితం చండూరుకు కోర్టు మంజూరైనప్పటికీ నేటికీ ఏర్పాటు కాలేదు. నాంపల్లి, మర్రిగూడ మండలాలకు చెందిన ప్రజలు దేవరకొండ వరకు, గట్టుప్పల, మునుగోడు, చండూరు ప్రజలు నల్గొండ వరకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో దూర భారం తప్పడం లేదు. నిజానికి కోర్టు ఏర్పాటుకు చండూరు అన్ని విధాల అనువుగా ఉంది. రెవిన్యూ డివిజన్ గా కూడా మారింది. చండూరు అన్ని విధాల అర్హతగా ఉన్నప్పటికీ దీనికంటే ముందు మరికొన్ని ప్రాంతాల్లో సైతం కోర్టులు ఏర్పాటయ్యాయి. ఇప్పటికైనా కోర్టు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం వెంకటరెడ్డి, డోలే నర్సాజి, అయితగోని లాల్ బహుదూర్ గౌడ్ , బొమ్మరబోయిన వెంకన్న, భువనగిరి రవి,ఆవుల ప్రేమ్ సుందర్, గంజి వెంకటేశ్వర్లు, ఏలే గీత, బరిగల నగేష్, మోర ప్రవీణ్ కుమార్, రమేష్, బొబ్బల స్వామినాథ, బరిగల వెంకటేష్, రవి, ఏల వెంకటేశ్వర్లు, భావన ఋషి, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
ఆదివారం 23 మార్చి 2025

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్





చండూరు మార్చి 22 (సూర్య టుడే):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం కాశీగూడెం లోని స్థానిక మజీద్ ఏ తఖ్వా మసీదు లో మజీద్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ఉపవాస (రోజా) దీక్షలను పురస్కరించుకొని స్థానిక ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మాట్లాడుతూ మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని తమ జీవిత సౌదాల్ని, సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్, చాంద్ సాబ్, కరీమ్ సాబ్, మాధార్, నజీర్, హైమాత్, గాలిబ్, మౌలానా, జిలానీ, షరీఫ్, ఖాసీం, రహీమ్, సలీం,యాకూబ్, బోడపట్ల వెంకట్ రెడ్డి, చిన్నారులు, మత గురువులు, తదితరులు పాల్గొన్నారు.


## స్పీకర్ డిలైట్ సెంటర్ ( స్పోకెన్ ఇంగ్లీష్)
## ఘనంగా ప్రారంభించిన టస్మా జిల్లా అధ్యక్షులు
## గాంధీజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ కోడి శ్రీనివాసులు





చండూరు మార్చి 22 (సూర్య టుడే):చండూరు మండల తేరట్టిపల్లి గ్రామానికి చెందిన బొట్ట గిరి శుక్రవారం రోజు చండూరు మున్సిపాలిటీలో సాయి దుర్గ కాంప్లెక్స్ లో నూతన స్పీకర్ డిలైట్ సెంటర్ ( స్పోకెన్ ఇంగ్లీష్ ) ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గౌరవ అతిథులుగా మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ ఇరిగి గురునాథం. వారు మాట్లాడుతూ ఈ స్పోకెన్ ఇంగ్లీష్ ను చండూరు మున్సిపాలిటీ విద్యార్థులు, మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇంగ్లిష్ లో నైపుణ్యం సంపాదించాలని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జ్ ఇర్గి గురునాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతరాజు దశరథ, గాంధీజీ విద్యాసంస్థల వైస్ ప్రిన్సిపల్ సరికొండ వెంకన్న, నారపాక నవీన్, సింగపంగా సురేష్, శంకర్, బొట్ట స్వామి, బొట్ట నాగార్జున, బొట్ట విష్ణు, బొట్ట రాజు, బొట్ట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి జాతర ఆదాయం



చండూరు మార్చి 22 (సూర్య టుడే):
భక్తులు అధిక సంఖ్యలో వేలంపాట లో పాల్గొని వారి అదృష్టాన్ని పరీక్షించుకొని వేలంపాట పాడారు. ఈ వేలంపాటలో పాడినవి కొబ్బరికాయ పాట, కొబ్బరి ముక్కలు, లడ్డు పులిహోర, ఫోటో కెమెరా, కళ్యాణం కట్నాలు, రథోత్సవం కట్నాలు, తైబజార్, కోడెల వేలం అభిషేకం టికెట్స్, అర్చన టికెట్స్, హుండీ, పాతహుండి పాట పాడగా మొత్తం 19 లక్షల 44 వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు, పాత బ్యాంకు బ్యాలెన్స్ 13 లక్షల 6000 ప్రస్తుతం మొత్తం దేవుడి కానుకలు 20 లక్షల 80 వేల ఎనిమిది వందల అరవై ఎనిమిది రూపాయలు. ఈ సందర్భంగా దేవాలయ కార్య నిర్వహణ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కృషికి నా వంతుగా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గన్ రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి, దేవాలయం కమిటీ ఇన్స్పెక్టర్ సుమతి, డైరెక్టర్ బోయపల్లి రాములు, అర్చకులు కారువంగా నర్సింహ శర్మ, తిరుపతయ్య శర్మ, శంకర్ శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# కోరిన కోరికలు తీర్చే శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత జాతర ఉత్సవాలు

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 22
చింతపల్లి మండల కేంద్రానికి హైదరాబాద్ - నాగార్జునసాగర్ రహదారి పక్కన గత 40 సంవత్సరాల క్రితం నిర్మింపబడిన శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత జాతర ఉత్సవాలు ఈనెల 23 నుండి 25 వరకు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. గతంలో చిన్న గుడి నిర్మితమై ఉండగా దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతూ గత 22 సంవత్సరాల క్రితం గుడిలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టింప చేశారు. ఆనాటి నుండి నేటి వరకు అప్పటి ఆలయ పూజారి ఈ దేవాలయ పీఠాధిపతులు దున్నఇద్ద య్య, కురుమిద్ద జంగయ్య, పర్వతానంద స్వామి గండికోట బాలయ్య, రాములు ఈ గుడి నిర్మాణాన్ని చేపట్టారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారి బ్రహ్మోత్సవాలను జాతర కార్యక్రమా లను నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ప్రస్తుత ఆలయ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్ జాతర మహోత్సవానికి ఆలయ ప్రాంగణంలో సకల సౌకర్యాలను సమకూరుస్తున్నారు. మండల



కేంద్రానికి సమీపంలో అమ్మవారి ఆలయం ఉండడంతో ప్రతినిత్యం ఎంతో మంది భక్తులు వివిధ గ్రామాల నుండి విచ్చేసి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. నూతన వాహనాలు కొనుగోలు చేస్తే అమ్మవారి వద్దనే బండ్లకు పూజలు చేయించుకోవడం జరుగుతుంది. హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి పక్కన అమ్మవారు కొలువై ఉండడంతో భక్తులు ఇక్కడ అమ్మవారిని దర్శించుకోనిదే ప్రయాణం చేయరు. మూడు రోజులు జరిగే అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవ జాతర కార్యక్రమాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు రానున్నారని చంద్రశేఖర్ పేర్కొన్నారు



.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో నాగుల పుట్ట ఉండడంతో మహిళలు ప్రతి ఆదివారం, శుక్రవారం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని కొలుస్తున్నారు. ఈ సందర్భంగా 23 ఆదివారం జాతర ప్రారంభోత్సవం. 24 సోమవారం బోనాలు ఫలహారం బండ్లు, 25న వనవాసం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్టు ఆయన వివరించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవాలని చంద్రశేఖర్ పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల వెడల్పు అంశంపై అసెంబ్లీలో మంత్రి సీతక్క చాంబర్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశం

చండూరు మార్చి 22 (సూర్య టుడే):
గ్రామాలలో పెరుగుతున్న వాహనాల రద్దీ నేపథ్యంలో గ్రామీణ రహదారులను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు పెంచాలని ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. గ్రామీణ ప్రాంతాలలో ఎడ్ల బండ్లు తిరిగే రహదారులలో వాహనాల సంఖ్య పెరిగిందని, ప్రతి గ్రామంలోకి కార్లు హెవీ వెహికల్స్ వెళ్తుండడంతో ఇప్పుడున్న రోడ్లు సరిపోవడం లేదని చెప్పిన రాజగోపాల్ రెడ్డి. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారులతో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల వెడల్పు నిర్ణయాన్ని చేపడతామని హామీ ఇచ్చారు. దాంట్లో భాగంగానే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో అసెంబ్లీలోని మంత్రిగారి చాంబర్లో సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రోడ్లను 3.5 మీటర్ల



నుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు చేస్తున్నామని దానికి సంబంధించిన ప్రపోజల్స్ కూడా రెడీ అయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపిన మంత్రి సీతక్క. రోడ్ల వెడల్పు కు సంబంధించి ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వండని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని కోరిన మంత్రి సీతక్క సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 22
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణపై చట్టబద్దత,బీసీ రిజర్వేషన్ బిల్లు, తెలంగాణ నిరుద్యోగులకు అండగా యువవికాసం పథకం తీసుకవచ్చిన సందర్భంగా మంచాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమురి రాంరెడ్డి,రాష్ట్ర మహిళ కాంగ్రెస్ నాయకురాలు గుండమోని జయమ్మ మల్లేష్,మాజీ ఎంపీటీసీలు ఎడ్మ నరేందర్ రెడ్డి,జయనందం,మాజీ సర్పంచులు రమాకాంత్ రెడ్డి,సదానందం ,సత్తయ్య,మంగశ్రీనివస్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల.రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు రావుల నాగరాజ్, చేతల.సతీష్, ఎన్ ఎస్ యూ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుకుడాల నరేందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సింగారం సుమన్, రామకృష్ణ,మిద్దె నవీన్,ప్రధాన కార్యదర్శి పంతంగి ప్రశాంత్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావాలి బుగ్గరాములు ముదిరాజ్,మండలబిసి సెల్



అధ్యక్షులు లింగం గౌడ్,వివిధ గ్రామాల అధ్యక్షులు రావుల బాషయ్య,రావుల శ్రీనివాస్,పల్లటి రవి,ఓరిగంటి లింగం,కాస గణేష్ యాదవ్, ఐ ఎన్ టి యు సి నాయకులు పల్లటి భాస్కర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసు,పంబల .బుగ్గరాములు, గుడ్డిమల్ల.చంద్రయ్య,కంబాలపల్లి. బుగ్గరాములు,జైపాల్ రెడ్డి,మార. సురేష్,కొంకణి ,విజయ్, మెగావత్ లక్ష్మణ్,పాశం.వెంకటేష్ గౌడ్,రాజేష్ యాదవ్,మార .లక్ష్మణ్,పరమేష్ యాదవ్, ంగల.సందీప్,మండల సోషల్ మీడియా కో-ఆర్డినటర్ ఎండి బురాన్,వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దాసరమోని.అశోక్ ముదిరాజ్,హరీష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆర్ల శ్రీకాంత్,ప్రవీణ్,భాస్కర్ రైనా,మాదరమోని. దీపక్,అశు,వంశీ ముదిరాజ్,ఉదయ్,పాండల. శ్రీనివాస్,రవి,రావుల.ఆనంద్,మణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 మార్చి 2025

# కథాన్ చెరువు కట్టను తొలగించిన రియల్ ఎస్టేట్ సంస్థ

**- యాజమాన్యం పై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి వెంటనే అరెస్టుచేయాలి.**

**- టీఎంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ్మ డిమాండ్**



ఇబ్రహీంపట్నం, సూర్యటుడే న్యూస్ ప్రతినిధి మార్చి 22 ఇబ్రహీంపట్నం పోల్కంపల్లి గ్రామంలో నాగులమ్మ చెరువు నుండి కథాన్ చెరువు,బురుకుంట వరకు వేళ్లే కలువను అక్రమంగా కబ్జాచేసి వెంచర్ చేస్తున్న యాజమాన్యంపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి శిక్షించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, గౌరవ అధ్యక్షులు పూల యాదయ్య మత్స్య సొసైటీ అధ్యక్షులు కావాలి లక్ష్మయ్య తదితరులతో కలిసి శనివారం పోల్కంపల్లి గ్రామంలోని బురు కుంట కాలువ చెరువును సందర్శించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ కథన్ చెరువు కట్టను దేవరకొండ మూర్తి, పల్స లక్ష్మయ్య అక్రమంగా కబ్జా చేసి పెద్ద కట్టను తొలగించి ఫ్రీ కాస్ట్ తో గోడ ఎట్లా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఇరిగేషన్ డిపార్ట్ మెంట్,రెవిన్యూ అధికారులు,వెంటనే వాటిని తొలగించాలని చెరువు కట్టను ఏదావిదిగా చేయాలన్నారు.కట్టను తెంచిన వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే టిఎం కేఎం కేస్ అధ్వర్యంలో మత్స్యకారులను ఐక్యం చేసి పగలగొడతామని హెచ్చరించారు. అదే విధంగా నాగులమ్మ చెరువు నుండి బురు కుంట వరకు ఉన్న కలువను 20 లక్షల రూ, బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. హైడ్రా సంస్థ కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులు కుంటల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. ఈ చెరువుల్లో నీళ్లు పుష్కలంగా ఉంటే 110 ముదిరాజ్ మత్స్యకారుల కుటుంబాలు,60 రైతు కుటుంబాలు జీవిస్తారని ఈ చర్యల వల్ల అ కుటుంబాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే కథన్ చెరువు కట్టను పున:నిర్మించాలని కాల్వ లను మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో కాసుల పర్వతాలు, కట్టెల శంకరయ్య, కట్టెల రాములు, కావాలి రవి,కావాలి శివక్రిష్ణ,రైతు ప్రతాపరెడ్డి, కుమ్మరి వెంకటేష్ కావాలి గోవర్ధన్, నర్సింహ్మా,బాల్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు చీమల రామకృష్ణకు అభినందనల వెల్లువ



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రగతి మార్చి 22

జాతీయ యాదవ హక్కుల పోరాటం సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు చీమల రామకృష్ణకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. శుక్రవారం మంచాల మండలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తన మిత్రులతో కలిసి చీమల రామకృష్ణను, సిఐ మధును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జలమోని రవీందర్, బండలేమురు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ,చిత్తాపురం మాజీ మార్కెట్ చైర్మన్ చంద్రయ్య, లింగంపల్లి మాజీ సర్పంచ్, మంథని శివ యాదవ్, ఏఎస్ఐ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండానిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.**




రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 22

శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును కలెక్టర్ డాక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# రామాలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన కునూ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



గుడిపల్లి టఉమ్మడి పి ఏ పల్లిఊ సాయి సూర్య న్యూస్ మార్చ్ 22 పెద్దగట్టు రామాలయం ప్రహరీ నిర్మాణం కి పెద్దగట్టు తాజామాజీ సర్పంచ్ నరేంద్ర గారి పిలుపు మెరకు 10000 నావంతుగా మీ కున్రెడ్డి రాజశేఖరరెడ్డి ఆహ్ ప్రహరీ నిర్మాణని కి సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో పెద్దగట్టు గ్రామ పెద్దలు పాల్గొనాడం జరిగింది.

# ఓ యువత మేలుకో ఐపీఎల్ బెట్టింగ్ మానుకో

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్**



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చి 22భారతదేశంలో అత్యధికం గా ఇష్టపడే క్రీడలు ఏమైనా ఉందా అంటే అది క్రికెట్ అని ఇండియాలో పుట్టిన చిన్న పిల్లోడిని అడిగిన చెప్తారు.అలాంటి క్రికెట్లో భాగంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఈరోజుతో ప్రారంభం కానుంది గత సంవత్సరాలలో కొండమల్లేపల్లి మండలం చుట్టుపక్క ప్రాంత ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ యొక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ నీ లైవ్ ద్వారా టీవీ ద్వారా చూస్తూ చాలామంది ఆనందపడుతున్నారు. కానీ అదేవిధంగా చాలామంది యొక్క ఐపిఎల్ బెట్టింగ్ బారినబడి ఎంతోమంది తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు.ఈ క్రికెట్ బెట్టింగ్ కోసం చాలామంది దగ్గర అప్పులు చేసి ఈ యొక్క క్రికెట్ బెట్టింగ్ లో పెట్టి పోగొట్టుకోవడమే కాకుండా ఆత్మహత్యదాగా వెళ్తున్నారని ఆయన బాధపడ్డారు. ఈ సందర్భంగా పెద్దలకి యువకులకు తెలియజేయునది ఏమనంటే యొక్క ఐపీఎల్ బెట్టింగ్ బారిన పడి జీవితాలు ఆగం చేసుకోవద్దని మనకోసం బ్రతుకుతున్న తల్లిదండ్రులకి మనం ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని ప్రతి ఒక్కరు క్రికెట్ చూస్తూ ఎంజాయ్ చేయండి కానీ బెట్టింగ్ దగ్గరికి మాత్రం వెళ్లొద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# శాలివాహన చక్రవర్తిని ఆదర్శంగా తీసుకుని కుమ్మరులు రాజకీయంగా ఎదగాలిగణపురం వెంకటేశ్వర్లు




కొండమల్లేపల్లి సాయిసూర్య న్యూస్ మార్చ్ 22

శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎంపిటిసి ఘనపురం వెంకటేశ్వర్లు ,దేవరకొండ కుమ్మర శాలివాహన సంఘం డివిజన్ అధ్యక్షులు తోటపల్లి కిరణ్ మాట్లాడుతూ అఖండ భారతావని పరిపాలించిన మహారాజు శాలివాహన చక్రవర్తి తమ పరిపాలనను సుభిక్షంగా నీతిమంతంగా పరిపాలించారన్నారు. శాలివాహన రాజు కాలంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేవారని అటువంటిరాజు వంశీయులం కుమ్మర శాలివాహనుల కావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. నాడు అఖండ భారతావని పరిపాలించిన మన వంశీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరులు ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవడం బాధాకరమన్నారు. కుమ్మరులు రాజకీయంగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని వారన్నారు. ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని కుమ్మర శాలివాహన కులస్తులందరూ ఏకమై వచ్చే ఎన్నికలలో విజయం సాధించాలని సూచించారు. శాలివాహన చక్రవర్తి పరిపాలన కాలాన్ని శాలివాహన శకంగా గుర్తించారని అన్నారు మూడు సముద్రాల మధ్యలో ఉన్న రాష్ట్రాలన్నింటిని స్వాధీనం చేసుకున్న ఘనుడని అఖండ భారతావని ఏకచత్రాధిపత్యంగా పరిపాలించిన ధీరశాలి అని వర్ణించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, గణపురం యాదయ్య, బత్తుల జంగయ్య ,మలికంటి కిరణ్ కుమార్, బొడ్డుపల్లి బాలకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి: కళ్లెం సురేందర్ రెడ్డి



చండూరు మార్చి 22 (సూర్య టుడే): యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్ రెడ్డి కోరారు. శనివారం చండూరులో ఆయన మాట్లాడుతూ... మండలంలో వరి మొదలు అయ్యాయి. వ్యవసాయ బోరుబావుల కింద సాగుచేసిన వరి పంటలు కోతకు వచ్చాయి. మరో వారం రోజులు అయితే కోతలు ఉన్నాయి. ఇప్పటికే ముందుగా నాట్లు వేసిన రైతులు కోతులను ప్రారంభించారు. అకాల వర్షాలు పడుతున్న సందర్భంగా రైతులు కోసిన ధాన్యాన్ని వెంట, వెంటనే కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# నేడు"ప్రపంచ నీటి దినోత్సవం"




రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్యటూడే న్యూస్ ప్రతినిధి మార్చి 22

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా సందర్భంగా శనివారం భూగర్భజలాలు హిమానీ నదుల – సంరక్షణపై కందుకూరు గ్రామంలో ప్లాంట్ లిపిడ్స్ ఇండస్ట్రీ సహకారంతో, పి ఆర్ డి పి ఎన్ జి ఓ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో రానున్న ఎండకాల తీవ్రత దృష్ట్యా నీటిని వృథా చేయకుండా చాలా పొదుపుగా వాడుకుంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమఇండ్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో మరియు ఇండస్ట్రీస్ ఆవరణలో వాననీటి సంరక్షణనిర్మాణాలు, ఇంకుడు గుంతలు,మరియు ఫాంపాండ్స్ తప్పక నిర్మించాలని తద్వారాభావి తరాలకు నీటి సంపదను వారసత్వంగా ఇవ్వాలని చెప్పటం జరిగింది అలాగేపాల్గొన్న వారితో నీటి పొదుపు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీస్ యాజమాన్యం,సిబ్బంది, కార్మికులు మరియు భూగర్భజలశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ వారి వ్యక్తిగత ప్రమాద బీమా పథకం సద్వినియం చేసుకోండి



భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి ( మార్చి 22) : కేశంపేట్ మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి పోస్ట్ ఆఫీస్ వారి వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు వారు మాట్లాడుతూ.. ఈ బీమా పథకం మేము తీసుకున్నాము అలాగే ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో అనుకోని సంఘటనలు జరుగుతున్నాయి వారు వారి కుటుంబ సభ్యులకు కోల్పోతున్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆధారం లేకపోవడం ఎన్నో ఇబ్బందులు పడుతుండడం మనం చూస్తూనే ఉన్నాం కావున ఈ బీమా పథకం ప్రతి ఒక్కరు తీసుకొని కుటుంబానికి ఎంతో మేలు చేసిన వారం అయితామని అన్నారు. కేవలం సంవత్సరానికి 500 చెల్లిస్తే 10 లక్షల బీమా వర్తిస్తుందని తెలియజేయడం జరిగింది, పోస్ట్ ఆఫీస్ వారు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో తీసుకెళ్తూ వారికి అవగాహన కల్పిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ పాలసీలు భారతదేశంలో ఎక్కడైనా చేసుకోవచ్చని ఎవరికైనా వర్తిస్తుందని తెలిపారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
ఆదివారం 23 మార్చి 2025

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్




హైదరాబాద్,మార్చి22 కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపి చారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగు తాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధా రంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయిం పుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగిం చేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుం దన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పోలీస్ ఉన్నతాధికారి మృతి

హైదరాబాద్,మార్చి22: హైదరాబాద్ పోలీసు శాఖలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ పోలీస్ ఉన్నతాధికారి దుర్మరణం చెందారు. హైదరాబాద్ అవుట్ స్కర్ట్స్ హయత్ నగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం వాకింగ్ కోసం వెళ్లిన ఆయన అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్-విజ యవాడ హైవే లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఈ ఘటన జరిగింది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బాబ్జీ లక్ష్మారెడ్డి పాలెం సమీపంలోని మైత్రీ కుటీర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు. శనివారం ఉదయం ఆయన నడక కోసం హైదరాబాద్-విజయవాడ హైవే దాటే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన బస్సు రోడ్డు దాటుతున్న బాబ్జీని ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో ఆయన ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకున్నారు. ఆయన మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బాబ్జీ మృతితో పోలీస్ శాఖలోని ఆయన మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇటీవలే ఆయనకు అడిషనల్‌గా ప్రమోషన్ రాగా.. ప్రస్తుతం రాచకొండ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## భారీగా విదేశీ మద్యం పట్టివేత

హైదరాబాద్,మార్చి22 హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడింది. బషీర్‌బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

## మెట్రోరైల్ సమయం పొడిగింపు

### ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం



హైదరాబాద్,మార్చి22 హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజ మాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్‌ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడు తున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది.

ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢిల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్-1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### పల్లకీమోసిన నిర్మాత దిల్‌రాజ్



నిజామాబాద్, మార్చి22 నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఇందూరు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ఆయన సోదరులు నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, నాయకులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శేష వాహనం వల్ల నాగ దోషాలు తొలిగిపోతాయని స్వామి అన్నారు. యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమా రాచార్యులు, విజయ్ స్వామిల ఆధ్వర్యంలో పూజాదికార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భా స్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, రవి, పాల్గొన్నారు.

## కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ బోల్తా



మంథని,మార్చి22పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో 16మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన

వ్యవసాయ కూలీలు మల్లారంలో మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని- కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఊడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలినవారిని పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## షాద్ నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సదుపాయాలు బేష్

### సామాజిక ఆరోగ్యకేంద్రం షాద్ నగర్ ను మిర్యాలగూడా కాయకల్ప్ పీల్డ్ అసిస్టెంట్స్ సందర్శన








షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 22):
సామాజిక ఆరోగ్యకేంద్రం షాద్ నగర్ ని మిర్యాల గూడ ఏరియా హాసిటల్ బృందం శనివారం నాడు సందర్శిచడం జరిగింది. ఇందులో భాగంగా 8 విభాగాల ( హాస్పిటల్ ఆఫీస్, శానిటేషన్ %a% హైజీన్, వేస్ట్ మేనేజ్ మెంట్, ఇనెక్షన్ కంట్రోల్, సపోర్ట్ సర్వీసెస్, హైజిన్ ప్రమోషన్, బియాండ్ హాసిటల్ బౌండరీ, ఏకో ఫ్రెండ్లీ ఫెసిలిటీ) గురించి పరిశీలించి రాష్ట్ర ప్రభుతానికి నివేదిక పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ అన్నీ విభాగాలు మరియు సదుపాయాలు మెరుగ్గా ఉనాయని డా.వై.ప్రజ్ఞా రెడ్డి ఇంచార్జ్ సిఎస్ ఆర్ఎంఓ మరియు వారి బృందం ప్రశంసించడం జరిగింది. ఈ కారక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ రెడ్డి, డా.జి.మాధవి దేవి ఆర్ఎంఓ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 22

ఎలిమినేడు గ్రామంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని శనివారం రోజు ఇబ్రహీంపట్నం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అవక తవకలు జరగకుండా చూస్తానని ప్రజలకు ఆయన తెలియజేశారు. ఈ విషయంలో ఎటువంటి దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. తాను నిరుపేదలకు అండగా ఉంటానని ఎటువంటి సమయంలోనైనా ఆపద ఉన్నప్పుడు తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించి నందుకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టినందుకుగాను ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మిగతా మంత్రివర్గ సహచరులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## యాదవ సంఘం సమావేశాన్ని ఖండిస్తున్నాం



నాంపల్లి మార్చి 22 (సూర్య టుడే):
నాంపల్లి మండలంలో యాదవ సంఘం నాయకులు సమావేశమైన విషయం నాంపల్లి మండలంలోని యాదవ సంఘం నాయకులందరికీ సమాచారం ఇవ్వకుండానే మరియు ప్రతి గ్రామ మేకలు గొర్రెలు పెంపకం ద్వారా సంఘం అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామాలలో సేవలు చేస్తున్నారు. వారికి యాదవ మాజీ ప్రజా ప్రతినిధుల కు సమాచారం ఇవ్వకుండా కొంతమంది బంధుత్వాలు కలుపుకొని జిల్లా అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు నాంపల్లి మండలంలోని అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుని ఎంపిక చేయాలని నిర్ణయిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని ఖండిస్తూ అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులందరికీ తెలిసే విధంగా చేసి మండల అధ్యక్షుని ఎంపిక చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తుంగపాడు తాజా మాజీ సర్పంచ్ దండిగా నరసింహ, తుంగపాడు తాజా మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల ఆంజనేయులు యాదవ్, మేళావాయి ఎంపిటిసి బత్తుల వంశి యాదవ్, నేరళ్ళపల్లి యాదవ సంఘం కార్యదర్శి బూడిద యాదయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 మార్చి 2025




# యూటర్న్ తీసుకున్న ఎఫ్ఐఐలు..

విదేశీ మదుపర్లు తిరిగి కొనుగోళ్లకు మొగ్గు చూపడం, బ్యాంకింగ్ షేర్ల రాణింపుతో శుక్రవారం సెన్సెక్స్, నిఫ్టీ ఒక శాతం మేర పెరిగాయి. గత ఐదు రోజుల వ్యవధిలోనే భారత మార్కెట్లకు రూ.22లక్షల కోట్ల సంపద వచ్చి చేరింది. యూటర్న్ తీసుకున్న ఎఫ్ఐఐలు.. భారత స్టాక్ మార్కెట్ ఇక పైపైకేనా..బిజినెస్ న్యూస్: కొన్ని నెలలుగా భారత స్టాక్ మార్కెట్‌ను పాతాళంలోకి నెట్టుకుంటూ వచ్చిన విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. కొన్ని రోజులుగా భారీ అమ్మకాలు, చిన్నా చితకా కొనుగోళ్లు జరుపుకుంటూ వచ్చి ఎఫ్ఐఐలు నిన్న (శుక్రవారం) బిగ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. మార్చి 21న అంటే నిన్న ఏకంగా రూ.7,470 కోట్ల మేర అధిక మొత్తంలో కొనుగోలు చేశారు. ఈ ఏడాదిలో వారి అత్యధిక ఈక్విటీ కొనుగోలు ఇదేనని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో



ఇండియన్ స్టాక్ మార్కెట్ మరింత ర్యాపిడ్ స్పీడ్‌తో దూసుకుపోతుందా? అనే ఆశలు నిన్నటి మార్కెట్ తీరు చూస్తే అర్థమవుతోంది.

# ఫిజిక్స్ వాలా IPO ద్వారా ఎందుకంత మొత్తాన్ని సేకరిస్తోంది..

ముంబై, మార్చి 22: భారతదేశంలోని అగ్రశ్రేణి ఎడ్యుటెక్ సంస్థ ఫిజిక్స్ వాలా దేశంలోని విద్యా సాంకేతిక సంస్థల్లో మొదటిదైన ఈ సంస్థ ఐపీవోకు వస్తోన్న సంగతి తెలిసిందే. ఆన్ లైన్ ద్వారా క్లాసులు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా స్టూడెంట్స్, పేరెంట్స్ కు బాగా దగ్గరైంది. ఈ సంస్థ ఇప్పుడు రూ. 4 వేల 600 కోట్ల విలువైన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (%ూఉూ%) ద్వారా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి ఉవ్విళ్లూరుతోంది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ కావడం ఈ కంపెనీకి ఒక పెద్ద అడుగైతే, ఇది స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన మొదటి భారతీయ విద్యా సాంకేతిక సంస్థ కావడం మరో విశేషం.




ఐపీవో (%ూఉూ%) ద్వారా నిధులు సమకూర్చుకుని ఎడ్యుటెక్ రంగంలో అగ్రగామిగా ఉండాలని ఫిజిక్స్ వాలా అనుకుంటోంది. ప్రతి వారం 9,500 గంటల విద్యా కంటెంట్ ని ఉత్పత్తి చేస్తూనే, భారతదేశంలోని 18,808 పిన్ కోడ్‌లలో విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అధునాతన సాంకేతికతతో పాటు, విద్యార్థులకు మరింత మేలైన ఫీలింగ్ కలిగేలా ఆధారిత టీచింగ్ ఫెసిలిటీస్ ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఐపీవో ద్వారా సేకరించే నిధులతో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి మరిన్ని దేశాలలో తమ సేవలు అందించాలని యోచిస్తోంది.

వివిధ పరీక్షలకు విద్యార్థుల్ని సన్నద్ధం చేయడమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా మరిన్ని కోర్సులను అందించాలని కూడా యోచిస్తోంది.కాన్ఫిడెన్షియల్ ప్రీ ఫైలింగ్ ద్వారా ఐపీవోకి వస్తామని సెబీని కోరింది సంస్థ. దీంతో ప్రాస్పెక్టస్ వివరాలను పబ్లిక్‌కు వెల్లడించకుండా నిలువరించేందుకు కంపెనీకి వీలుంటుంది. ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ, సూపర్‌మార్ట్ కంపెనీ విశాల్ మెగా మార్ట్ తరహాలో ఐపీవోకు గోప్యతా దరఖాస్తు విధానాన్ని ఎంచుకుంది. ప్రక్రియను నిర్వహించడానికి ఫిజిక్స్ వాలా సంస్థ కోటక్ మహీంద్రా క్యాపిటల్,
 యాక్సిస్ బ్యాంక్, మోర్గాన్, ఇంకా గోల్డ్‌మన్ సాచ్స్ వంటి ప్రధాన పెట్టుబడి బ్యాంకులుతో భాగస్వామ్యం కుదుర్చుకుంది.

# ట్విట్టర్ బ్లూ బర్డ్ లోగో వేలం వేసిన ఎక్స్..

ట్విట్టర్ పేరు చెప్పగానే అందరికీ ముందుగా అందమైన నీలి పక్షి లోగో కళ్ల ముందు మెదులుతుంది. ప్రపంచ కుబేరుడు, స్పేస్ ఎక్స్ అధినేత ఎలన్ మస్క్ ట్విట్టర్ కొనుగోలు చేసిన తర్వాత సీన్ మారిపోయింది. పేరు ట్విట్టర్ నుంచి ఎక్స్ గా మార్చడం సహా అనేక మార్పులు చేశాడు. తాజాగా ఇప్పుడు ట్విట్టర్ ఐకానిక్ బ్లూ బర్డ్ లోగోను వేలం వేసింది ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్. అరుదైన వస్తువులను వేలం వేసే 'ఆర్ఆర్ ఆక్షన్' సంస్థ ఇటీవల నిర్వహించిన వేలంలో ట్విట్టర్ బర్డ్ లోగోను వేలం వేసినట్లు ధృవీకరించింది. ఇంతకీ, ప్రసిద్ధ ట్విట్టర్ లోగో వేలంలో ఎంత ధరకు అమ్ముడుపోయిందంటే..




## వేలంలో ఎంత పలికిందంటే..

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలోన్ మస్క్ 2022 అక్టోబర్‌లో 44 బిలియన్ డాలర్లతో ప్రముఖ సోషల్ మీడియా సంస్థ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత అనేక మార్పులు చేశారు. ముందుగా పేరును 'ఎక్స్'గా రీబ్రాండ్ చేశారు. ఆ తర్వాత ట్విట్టర్ కంపెనీకి చెందిన 75 శాతం ఉద్యోగులను తొలగించడంతో పాటు ఆఫీస్ ఫర్నిచర్, వంటగది సామాన్లు సహా అనే విలువైన పాత జ్ఞాపకాలను ఎక్స్ కంపెనీ వేలం వేసింది. ఇది జరిగి కొద్ది నెలలకే శాన్‌ఫ్రాన్సిస్కోలోని హెడ్‌క్వార్టర్ వద్ద కనిపించే ట్విట్టర్ ఐకానిక్ బ్లూ బర్డ్ లోగోను వేలానికి పెట్టారు. 'ఆర్ఆర్ ఆక్షన్' సంస్థ నిర్వహించిన వేలంలో 12 అడుగుల పొడవు, 9 అడుగుల వెడల్పు, 254 కిలోల బరువు గలం ట్విట్టర్ గుర్తు దాదాపు రూ.30 లక్షలకు (35వేల డాలర్లకు) అమ్ముడైనట్లు తెలుస్తోంది. వేలంపాటలో ఈ గుర్తును దక్కించుకున్న వ్యక్తి పేరు బయటికి వెల్లడించలేదు.ట్విట్టర్ పక్షి లోగోకు బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు లారీ బర్డ్ పేరు మీద "లారీ" అని పేరు పెట్టారు . 2023లో మస్క్ ప్లాట్‌ఫామ్‌ను %శ% గా రీబ్రాండ్ చేసే వరకు ఇదే కంపెనీ లోగోగా ఉండేది. 2012 నుండి 2023 వరకు ట్విట్టర్ కంపెనీ చిహ్నంగా ఉండేది.

# మహీరా ప్రేమలో మహ్మద్ సిరాజ్..

## ఎటువంటి రిలేషన్ లేదన్న సిరాజ్



క్రికెట్ అభిమానులకు మహ్మద్ సిరాజ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ యంగ్ క్రికెటర్ తెలుగు ప్రజల్లోనూ పాపులర్. హైదరాబాదీ యువకుడు కావడంతో ఈ టీం ఇండియా క్రికెటర్ మీద మనోళ్లు ఇంకాస్త ఎక్కువ అభిమానం చూపిస్తారు. ఇతను ఓ హిందీ అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడని పుకార్లు వచ్చాయి. సదరు రూమర్లను సిరాజ్ ఖండించారు. అసలు ఎవరు ఆ మహీరా శర్మ? ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి? మహీరా శర్మ తో తనకు ఎటువంటి రిలేషన్ లేదని మహ్మద్ సిరాజ్ స్పష్టం చేశారు. అసలు వీళ్లిద్దరి మధ్య ప్రేమ ఉందనే పుకారు ఎప్పుడు మొదలైందో తెలుసా? రెండు సంవత్సరాల క్రితం! ఇన్‌స్టాగ్రామ్‌లో మహీరా శర్మ పోస్ట్ చేసిన ఒక ఫోటోను 2023లో మహ్మద్ సిరాజ్ లైక్ చేశారు. అప్పట్నుంచి ఇద్దరి మధ్య ప్రేమ ఉందని, డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ఒకానొక సమయంలో మహీరా తల్లి ఆ వార్తలను ఖండించారు కూడా! అయినా ఆ ప్రచారం ఆగలేదు. అయితే ఇప్పుడు మహ్మద్ సిరాజ్ ఆ వార్తలను ఖండించారు. ముంబైలో మార్చి 20న ఒక అవార్డు వేడుకకు మహీరా శర్మ హాజరు కాగా... ఐపీఎల్ గురించి ఫోటోగ్రాఫర్లు టీజ్ చేశారు. మీకు ఇష్టమైన టీమ్ ఏది? అంటూ కాసేపు ఆట పట్టించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహ్మద్ సిరాజ్ దృష్టి వరకు వచ్చింది. దాంతో పాపారాజీ ఫోటోగ్రాఫర్లకు తనకు సంబంధించిన క్వశ్చన్స్ అడగవద్దని రిక్వెస్ట్ చేశారు. తమ మధ్య రిలేషన్షిప్ ఉందనేది పూర్తిగా నిరాధారమైన వార్త అని, అందులో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మహ్మద్ సిరాజ్ గాళ్ ఫ్రెండ్ అంటూ ప్రచారంలో ఉన్న మహీరా శర్మ ఎవరో తెలుసా? ఆమెది జమ్మూ అండ్ కశ్మీర్. నవంబర్ 25, 1997లో జన్మించింది. ఉన్నత చదువుల కోసం ముంబై షిఫ్ట్ అయ్యింది. బిగ్ బాస్ సీజన్ 13లో పార్టిసిపేట్ చేయడం ద్వారా మహీరా శర్మ పాపులర్ అయ్యింది. ఆ షో తర్వాత ఆమె సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అంతకు ముందు ఆవిడ కొన్ని టీవీ సీరియల్స్ చేసింది.

# టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్

బుమ్రాపై బెన్ డకెట్ వివాదాస్పద వ్యాఖ్యలు
నెటిజన్ల నుంచి గట్టినగా తగిలిన సెగ
ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్ చేసిన బెన్ డకెట్



భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరుపారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్‌కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్? (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేడు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్ స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడించాల్సిన జట్టు. మనం ఓడించగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా




ప్లాట్‌ఫామ్ ఎక్స్?లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు.

# ముంబయిని ట్రోల్? చేసిన ఆర్సీబీ

ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్? బెంగళూరు వివాదానికి తెర తీసింది. ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు జరిగిన తీరును ఎగతాళి చేస్తున్నట్లుగా ఉన్న ఆర్సీబీ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్సీబీకి చెందిన 'మిస్టర్ నాగ్స్' ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటీదార్?తో ముచ్చటిస్తున్న సందర్భంలో ముంబయి ఇండియన్స్‌ను ట్రోల్ చేశాడు. ఇంతకీ అతడు ఏమన్నాడంటే? 'పటీదార్ మొత్తానికి నువ్వు కెప్టెన్ అయ్యావు. ఆర్సీబీ గత కెప్టెన్లు నీ ఎంపికకు మద్దతు ఇచ్చారు. విరాట్, డుప్లెసిస్ నీకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఐపీఎల్?లో మిగతా జట్ల కెప్టెన్సీ మార్పు కూడా ఇలాగే జరిగిందని నువ్వు అనుకుంటున్నావా?' అని అడిగాడు. దానికి పటీదార్ కాంట్రవర్సీలకు ఛాన్స్ ఇవ్వకుండా




'నన్ను మన్నించండి. నాకు ఆ విషయాలేమీ తెలియవు' అని తెలివిగా చెప్పి తప్పించుకున్నాడు. దీనికి 'రజత్ నీకు నిజంగా తెలియదా? అయితే ఎందుకు నవ్వుతున్నావు? అంటే నీ ఉద్దేశం  అనే కదా!' (ముంబయు ఇండియన్స్‌కు తెలియదు అనే అర్థంలో) అని మిస్టర్ నాగ్ అన్నాడు. పటీదార్– నాగ్స్?కు మధ్య జరిగిన ఈ చిట్?చాట్? సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే గతేడాది హార్దిక్ పాండ్యను ముంబయి తిరిగి జట్టులోకి తీసుకుంది. రోహిత్ శర్మ స్థానంలో పాండ్యను మేనేజ్?మెంట్ కెప్టెన్‌గా నియమించింది.

# బస్సు వెనుక పరిగెత్తిన రహానే

కోల్‌కతా నైట్ రైడర్స్, రజత్ పాటిదార్ కెప్టెన్సీలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ తో నేటి నుంచి ఐపీఎల్ ప్రారంభం కానుంది. దీనికి ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) కెప్టెన్ అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అజింక్య రహానే విషయంలో ఏదో జరుగుతోంది.. తను చేతిలో బ్యాట్ పట్టుకుని బస్ వెనుక పరిగెడుతూ కనిపించాడు. అజింక్య రహానె వీడియో చూసిన తర్వాత తప్పకుండా నవ్వు ఆపుకోలేరు. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ చేతిలో బ్యాట్ పట్టుకుని జట్టు బస్సు వెనుక పరిగెత్తాల్సి వచ్చింది. ఈడెన్ గార్డెన్స్‌లో ప్రాక్టీస్ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు హోటల్‌కు తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైంది. జట్టు బస్సు దాని కెప్టెన్ అజింక్య రహానె లేకుండా బయలుదేరడం ప్రారంభించింది. దీని తరువాత అజింక్య రహానే చేతిలో బ్యాట్‌తో పరిగెడుతూ కనిపిస్తాడు. అయితే, అజింక్య రహానె వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన తర్వాత, అభిమానులు తమ నవ్వును ఆపుకోలేకపోతున్నారు. ఈ వీడియో చూసిన తర్వాత నెటిజన్ల కామెంట్లతో కామెంట్ బాక్స్ నిండిపోయింది. ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్ ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) మధ్య జరుగుతుంది.



సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 మార్చి 2025

# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్.

ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది.

అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్



సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను.

# రష్మిక కోసమే స్పెషల్ సాంగ్




నేను గైడ్ చేస్తా.. నేను గైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రష్మిక ఈ సికందర్‌లో ఎలా కనిపిస్తారో, ఎంత మెస్మరైజ్ చేస్తారో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు నేషనల్ క్రష్ ఫ్యాన్స్.

# సమంత ఓటీటీలకే పరిమితమా..?



సోషల్ మీడియాలో నాన్ స్టాప్‌గా ట్రెండ్ అవుతోంది సమంత పేరు. ఇంత సడన్‌గా ఇప్పుడు ట్రెండింగ్‌లో ఎందుకున్నట్టు అని ఆరా తీస్తే ఆసక్తికరమైన విషయాలే బయటపడ్డాయి. అందులోనూ సమంత వారందరికీ థాంక్స్ చెప్పిన విషయాన్ని ఇష్టంగా షేర్ చేస్తున్నారు నెటిజన్లు. ఇంతకీ సామ్ థాంక్స్ ఎందుకు చెప్పినట్టు? చూసేద్దాం పదండి... సిటాడెల్ హనీ బన్నీని పూర్తి చేయడమే నేనందుకున్న పెద్ద అవార్డు అని ఓపెన్ అయ్యారు సామ్. సిటాడెల్ షూట్‌లో ఎన్నో సార్లు స్పృహ తప్పి పడిపోయిన విషయాన్ని మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటున్నారు సూపర్‌లేటివ్ లేడీ సమంత. సిటాడెల్ సమయంలో తన సహనాన్ని తానే మెచ్చుకున్నట్టు చెప్పారు. మిమ్మల్ని మీరు మెచ్చుకోవడం కాదు మేడమ్... అవార్డులు కూడా మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తున్నాయని అంటున్నారు నెటిజన్లు. ఓటీటీ అవార్డుల వేడుకలో ఉత్తమ నటిగా అవార్డు తీసుకున్నారు సామ్. నామినేషన్లలో చాలా మంది సామ్‌కి ఇష్టమైన నటీమణులున్నారట.. అయినా తనకు అవార్డు రావడం ఆనందంగా ఉందంటున్నారు సామ్. సామ్.. నార్త్ కే పరిమితమవుతారా? ఓటీటీలకే ఫిక్సవుతారా? అంటూ రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. నిర్మాతగానూ ఓ స్టెప్ ముందుకేశారు సామ్. ఆమె ఇలాంటివి ఎన్ని చేసినా రాని హై.. జస్ట్ ఓ సినిమాకు సైన్ చేస్తే తమకు వచ్చేస్తుందన్నది ఫ్యాన్స్ ఫీలింగ్. ఇంతకీ సామ్.. ఫ్యాన్స్ మాటల్ని పట్టించుకుంటున్నట్టేనా...?

# నిహారిక పాదాలకు ఏమైంది..?





నిహారిక పోస్ట్ చూసిన నెటిజన్ల ప్రశ్నలు

దాదాపు డజను మంది హీరోలున్న మెగా కాంపౌండ్ నుంచి సోలో హీరోయిన్‌గా వచ్చిన అందాల ముద్దుగుమ్మ నిహారిక. యాంకర్‌గా పరిచయమై ఆ తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులని పలకరించింది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్‌గా మారిన నిహారిక ఆ తర్వాత పలు సినిమాలు చేయగా, ఏ ఒక్క సినిమా కూడా మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో నిహారిక హీరోయిన్ గా కాకుండా నిర్మాణ రంగం వైపు వేసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా నిలిచారు. మంచి కంటెంట్‌తో , తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేస్తూ హిట్లు కొడుతూ విమర్శల ప్రశంసలు దక్కించుకుంటుంది. నిహారిక ముద్దపప్పు అవకాయ్, నాన్న కూచి, మ్యాడ్ హౌస్ , ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హలో వరల్డ్, బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌లు నిర్మించి మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది కమిటీ కుర్రోళ్లు అనే సినిమాను నిర్మించారు. రూ. 10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లు రాబట్టి తొలి ప్రయత్నంలోనే నిహారిక నిర్మాతగా మంచి సక్సెస్ దక్కేలా చేసింది. ఇక ప్రస్తుతం వాట్ ది ఫిష్ అనే సినిమాను నిర్మిస్తున్నారు నిహారిక కొణిదెల. ఇక ఈ అమ్మడు నిర్మాతగా రాణిస్తూనే హీరోయిన్‌గాను మంచి హిట్ కోసం ప్రయత్నిస్తుంది. మలయాళ మూవీ మద్రాస్ కారన్‌లో నిహారిక హీరోయిన్‌గా నటించగా, ఈ చిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్న నిహారిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకి సంబంధించిన విషయాలని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది.

# బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన మెట్రో...

## ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల




బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com